## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కవిటి, ఏప్రిల్ 17( ఆంధ్ర ప్రభ ): కవిటి మండలం జగతి ఫీడర్ లైన్లోని జంగిల్ క్లియరెన్స్ చేయు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు లండారిపుట్టుగ, కొండిపుట్టుగ, కొత్తపుట్టుగ, ఇంటివెనుకపుట్టుగ, సిలగాం గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస ఈఈ జి. యజ్ఞేశ్వరరావు ఒక ప్రటకనలో తెలిపారు. ఆయా గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మౌళిక వసతులకు అధిక ప్రాధాన్యత



కవిటి, ఏప్రిల్ 17( ఆంధ్ర ప్రభ ): పంచాయతీ పరిధిలో మారుమూల గ్రామాల్లో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి అన్నారు. ఈ మేరకు గురువారం బెజ్జిపుట్టుగ పంచాయతీ బొగిడియపుట్టుగ లో పంచాయతీ నిధులు నుంచి సుమారుగా 3 లక్షలు తో సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ ఎస్పీ.నారాయణ స్వామి చేతులు మీదగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య , ఉప సర్పంచ్ బోగిడియా మంగమ్మ, భవాని స్వామి, చందు, కృష్ణ ముకుంద తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణి స్కూల్ లో సర్వేపల్లి వర్ధంతి



కవిటి, ఏప్రిల్ 17( ఆంధ్ర ప్రభ ) మండల కేంద్రమైన కవిటి శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ప్రిన్సిపల్ బిందు మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం టీచర్ సంతోష్ సర్వేపల్లి యొక్క జీవితం అతను ఉపాధ్యాయ వృత్తి అతనికి శిష్యులు చేసినటు వంటి సత్కారాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరికరాలు రైతులకు అందుబాటులో ఉండాలి



కవిటి, ఏప్రిల్ 17( ఆంధ్ర ప్రభ): కస్టమ్స్ హైరింగ్ సెంటర్స్ కు ప్రభుత్వం అందించిన వ్యవసాయ పరికరాలను రైతులకు అందుబాటులో ఉండాలని ఏవో పి. శ్రీదేవి అన్నారు. ఈ మేరకు గురువారం మండలం లోని బెలగాం,డీజీ పుట్టుగ, కవిటి-2, బొరివంక, మాణిక్యపురం గ్రామాలో కస్టమ్ హైరింగ్ సెంటర్ల లో ఉన్న పనిముట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవమైన పరికరాలను రైతులకు తక్కువ ధరకు అద్దెకు ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రైతులు, ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## పెద్దలంబ ప్రాథమికోన్నత పాఠశాలను
### యధావిధిగా కొనసాగించాలి



సారవకోట ఏప్రిల్ 17( ఆంధ్ర ప్రభ ) మండలంలోని పెద్దలంబ ప్రాథమికొన్నత పాఠశాలను యధా విధిగా కొనసాగించాలని ఎస్ఎంసి సభ్యులు మరియు గ్రామస్తులు ఎంఈఓ ఎం వి రమణమూర్తికి గురువారం నాడు ఎంఆర్సి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పాఠశాలను వేరే ప్రాంతానికి మార్చాలని అధికారుల నుండి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది కావున తమ గ్రామంలో ఉన్న మండల ప్రాథమి కోన్నత పాఠశాలను యధావిధిగా ఉంచాలని కోరారు.

## నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాల భరోసా



కవిటి, ఏప్రిల్ 17( ఆంధ్ర ప్రభ ):నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలు బాసట గా నిలుస్తున్నాయని ప్రధానోపాధ్యాయురాలు శాంతి అన్నారు. ఈ మేరకు గురువారం కపాసుకుద్దీ పంచాయితీ పరిధిలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను పాఠశాల సిబ్బందితో కలిసి నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వము అన్ని విద్యా వసతులు సౌకర్యాలు కల్పిస్తున్నదని, ఉచిత ఏకరూప దుస్తులు, స్కూల్ బ్యాగు, టెస్ట్ బుక్స్, రుచికరమైన మధ్యాహ్న భోజనం, రాగి జావ విద్యార్థులకు అందుబాటులో ఉంచిందని దాన్ని వినియోగించుకొని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పొందాలని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాల పేటలో ఆరు నుండి పది తరగతులలో ప్రవేశాలు పొంది నాణ్యమైన విద్య పొందాలని ఇంటింటా తిరిగి తల్లిదండ్రులకు తెలియజేశారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, ఐఎఫ్పి పానెల్ బోర్డుస్ ద్వారా డిజిటల్ విద్య అందించబడుతున్నదని, అనుభవజ్ఞులైన సబ్జెక్టు ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలియజేశారు.ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆనింగి నాగేశ్వరరావు, కింజరాపు రామకృష్ణ, మొర్రి గోపి, సిఆర్ఎంటి పొ ల్లాయి హేమారావు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలివ్ రిడ్లీ తాబేలు సంరక్షణపై చిత్రలేఖన పోటీలు



కవిటి, ఏప్రిల్ 17( ఆంధ్ర ప్రభ ):జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలివ్ రెడ్లే తాబేల్ల సంరక్షణ పై అవగాహన కల్పించేందుకు కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల చిత్రలేఖన పోటీలను మండల స్థాయిలో నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని అన్ని పాఠశాల నుండి సుమారు 30 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొని బొమ్మలు గీసి, ఆలివ్ రిడ్లే సంరక్షణపై అవగాహన కల్పించారు. తాబేల సంరక్షణ మన భావి జీవితానికి ఎంతో అవసరమని సముద్రంలో తాబేళ్లను ఎప్పుడు రక్షిస్తూ ఉండాలని కవిటి మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి తెలియజేశారు. ఈ పోటీలలో మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలగాం జి రోషిని , బహుమతి ద్వితీయ బహుమతి ప్రభుత్వ పాఠశాల కవిటి విద్యార్థిని దుద్ది లిఖిత సాధించారు. వీరికి బహుమతులను ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటి ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు , కవిటి మండలం ఎంఈఓ ధనుంజయ మజ్జి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి
### మరొకని పరిస్థితి విషమం



సోంపేట ఏప్రిల్ 17(ఆంధ్రప్రభ)

సోంపేట మండలం బేసి రామచంద్రాపురం గ్రామ సమీపంలో గల జాతీయ రహదారిపై పలాస వైపు నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకులు అదుపుతప్పి డివైడర్ ని ఢీ కొట్టి రోడ్డుపై పడడంతో అదే మార్గం గుండా వస్తున్న లారీ క్రింద పడి ప్రమాదానికి గురైన వాహనాన్ని నడుపుతున్న రుద్రశెట్టి (23) అక్కడికక్కడే మృతిచెందగా మరో యువకుడు( బబ్లు శెట్టి) తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స కోసం ఆసుపత్రిలో తరలించి బారువ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై హరిబాబు నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బారువ ఎస్సై హరిబాబు నాయుడు ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు గంజాం జిల్లా దిగపొండి గ్రామానికి చెందిన మృతుడు రుద్ర.శెట్టితో పాటుగా బబ్లుశెట్టి ఒంగోలులో ఓ గ్రానైట్ కంపెనీలో పని చేస్తున్నారని ద్విచక్ర వాహనంపై ఒంగోలు నుండి తిరిగి గంజాం జిల్లా లో స్వగ్రామానికి వస్తుండగా బేసి రామచంద్రపురం గ్రామ సమీపంలో గల జాతీయ రహదారిపై అదుపుతప్పి డివైడ్ ని ఢీకొట్టడంతో రోడ్డుపై ఇద్దరు యువకులు పడిపోవడంతో వెనుక నుండి అతివేగంగా వస్తున్న లారీ ఢీకొట్లంతో రుద్రశెట్టి సంఘటన స్థలంలోనే మృతి చెందాడని బబ్లు.శెట్టి తీవ్రగాయాలతో ప్రాణాలతో బయటపడ్డాడని క్షతగాత్రునికి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలియజేశారు.

### ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం ..
## ప్రభుత్వ పాఠశాలలకు పునర్వైభవం తెప్పిద్దాం

**కవి డిల్లేశ్వరరావు**



సారవకోట ఏప్రిల్ 17( ఆంధ్ర ప్రభ ) ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం ప్రభుత్వ పాఠశాలలకు పునర్వై భవం తెప్పిద్దాం అని మండల కేంద్రమైన సారవకోట గ్రామానికి చెందిన ఋష్యశృంగు ఢిల్లేశ్వరరావు ఒక కవితను వర్ణించారు. ఈ మేరకు ప్రభుత్వ బడి లో చదువులు మొక్కు బడి వికావు, మెరుగైనవి, మేలైనవి, మేటివి శిక్షణను పొంది, ఉపాధ్యాయ పరీక్షలలో ఎంపిక కా బడి న మేటి ఉపాధ్యాయులచే బోధింప బడి మంచి ఫలితాలు సాధించే మహోన్నత బడులు, చదువుల గుడులు. విద్యార్థులకు పైసా ఖర్చు లేనివి ప్రభుత్వ బడులు. ప్రభుత్వ బడుల్లో డిజిటల్ క్లాసులు, ప్రయోగశాలలు, ఫర్నీచర్, ప్లే గ్రౌండ్ (ఆట స్థలం), పుస్తకశాలలు ఉంటాయి. పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, ప్రత్యేక దుస్తులు, ప్రగతికార్డులు ఇస్తారు, ప్రతీ పిల్లవాని ఖర్చులు నిమిత్తం తల్లికి డబ్బులు కొంత ఇవ్వబడి, అధిక మార్కులకు సాధించిన వారికి ఉపకార వేతనాలు ఇవ్వ బడి , ఐఐటీ ప్రవేశాలలో ప్రభుత్వ బడిలో చదివి ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎక్కువ సీట్లు కేటాయింప బడి వారికి చదువులను ఉచితంగా అందింప బడి వారి తల్లి దండ్రులకు ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వ బడులు ఎంతగానో సహాయపడుతున్నాయి. కొందరు హోదా కోసం, మరికొందరు వాళ్ళు, వీళ్ళు చదివిస్తున్నారని వారి తాహతుకి మించి పేద, మధ్య తరగతి వారు కార్పోరేట్ , కాన్వెంట్, ప్రైవేట్ పాఠశాలల్లో ముందుగా చేర్పించి కొన్నాళ్ళకు యాజమాన్యాలు నిర్ణయించిన రకరకాల ఫీజుల దోపిడీకి సామాన్యులు గురై అధిక ఫీజులు కట్టలేక అప్పుల్లో దిగబడి, అవస్థలబడుతున్నారు. విద్య వారి వద్ద కొనుబడి సరుకుగా అయిపోయింది.అందుకే వెంటనే తిరిగి పిల్లల్ని ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం.ప్రభుత్వ పాఠశాలలకు పునర్వైభవం తెప్పిద్దాం అని డిల్లేశ్వరరావు కవిత రూపంలో వినిపించారు.

## మట్టి నమూనాలు సేకరణ



సోంపేట ఏప్రిల్ 17(ఆంధ్రప్రభ )నేల ఆరోగ్య పత్రం పథకం కింద ఖరీఫ్ 2025 వంటకాలానికి మూసార పరీక్ష ఫలితాలు అందజేసేందుకు మండలం లో 8524 తీయటానికి ప్రణాళికలు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి బొర్ర నరసింహమూర్తి తెలియజేశారు. ఈ మేరకు గురువారం మట్టి నమూనాలు సేకరణ కార్యక్రమం బారువ పంచాయతీ పరిధిలో గల నూకలూరు పంట పొలాల్లో ప్రారంభించారు గడచిన రెండు సంవత్సరాల్లో నమూనాలు సేకరించని పొలాల్లో ఒక నమూనా కోసం నాలుగైదు చోట్ల విఆకారం లో పంట చేసి దానిలో పైనుంచి కింద వరకు పొరను సేకరించి చత్ర శ్రీకరణ పద్ధతిలో సుమారు అరకేజీ మట్టి వివరాలతో ఆన్లైన్లో నమోదు చేసి ప్రయోగశాలకు పంపించాలని తెలిపారు చెట్ల నీడలో గట్ల పక్కన పశువులు పంట వేసిన తర్వాత పంట పొలంలో నమూనాలు సేకరించరాదని ఖాళీగా ఉన్న నేలలోనే మట్టిని సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు దున్న సత్యం నూకల పున్నయ్య వ్యవసాయ సహాయకులు పవిత్ర ప్రవీణ్ పాల్గొన్నారు

## నాటు సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



సోంపేట ఏప్రిల్ 17(ఆంధ్రప్రభ ) సోంపేట సర్కిల్ పరిధిలో గల ఏజెన్సీ ప్రాంతాలలో సారా తయారు చేసే కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి రెవిన్యూ అధికారుల సమక్షం లో బెల్లపు ఊటలను నాటు సారాను ధ్వంసం చేశారు. ఈ మేరకు గురువారం మందస మండలంలో పిడిమందస పంచా యతీ పరిధిలో గల సవర మజ్జి, మంద సముద్రం గ్రామాల పరిధిలో సర్వే నెంబర్ 51 లో నాటు సారా తయారీ పొయ్యిలను గుర్తించి అప్పటికే నాటు సారా తయారు చేసేందుకు సిద్ధంగా ఉంచిన వెయ్యి లీటర్ల బెల్లపు ఊటలు 20 లీటర్ల నాటు సారాను రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో ధ్వంసం చేశారు. నాటు సారా తయారవుతున్న సర్వే నెంబర్ 51 స్థలం సవర బానమ్మదిగా గుర్తించి కేసులో ఇన్వాల్వ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ అధికారులు తెలియజేశారు. బుడంబో గ్రామంలో టి కృష్ణారావు బి కామరాజు లను 16 లీటర్ల నాటు సారా తో పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ కే బేబీ తెలియజేశారు. ఏజెన్సీ లో జరిగిన దాడుల్లో ఎక్సైజ్ సీఐ బేబీ తో పాటుగా ఏ ఈ ఎస్ ఎం శ్రీనివాసరావు, మొబైల్ పార్టీ సిఐ జీవి రమణ తో పాటుగా శాఖల సిబ్బంది విఆర్ఓ గౌరీ సర్వేయర్లు దివాకర్ గోపి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సోంపేట ఏప్రిల్ 17(ఆంధ్రప్రభ ) నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కొర్ల సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. ఈ మేరకు గురువారం పత్రికలకు ప్రకటన విడుదల చేస్తూ కొర్లం సబ్స్టేషన్ 11 కెవి ఉద్దానం ఫీడర్ పరిధిలో చెట్టు కొమ్మలు కొట్టడం నేపథ్యంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని పీడర్ పరిధిలో గల బారువా గొల్లగండి చాపల గొల్ల గండి, బారువ కొత్తూరు తో పాటుగా ఆర్డబ్ల్యూఎస్ పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అంతరాయం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి యగ్నేశ్వర రావు తెలియజేశారు.

## బ్యాంక్ పిఓ గా ఎంపికైన విద్యార్థికి ఘన సన్మానం



సోంపేట ఏప్రిల్ 17(ఆంధ్రప్రభ ) ఇటీవల కాలంలో విడుదలైన యూనియన్ బ్యాంక్ పిఓ ఫలితాల్లో సోంపేట పట్టణంకు చెందిన ప్రముఖ ఉపాధ్యాయుడు అల్లు బైరి కుమారుడు సాత్విక్ మొదటి ప్రయత్నం లోనే ఉద్యోగం సాధించడంతో తాను చదువుకున్న విద్యాసంస్థల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గురువారం సోంపేట పట్టణంలో గల సంస్కార భారతి విద్యాసంస్థలలో ఇంటర్ డిగ్రీ పూర్తి చేసుకున్న అల్లు సాత్విక్ ఇటీవల కాలంలో విడుదలైన యూనియన్ బ్యాంక్ పి ఓ ఫలితాలలో మొదటి ప్రయత్నంలోనే ఎంపిక కావడంతో విద్యా సంస్థల అధినేతలు అధ్యాపక సిబ్బంది సాత్విక్ ఘనంగా సన్మానించారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ అవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28 ఏప్రిల్ 2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942512678 | కురమన జి శ్రీ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942512670 | కురమన ఎస్.కుమార్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకువారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్